
సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం, 24, ఆగస్టు, 2022



జలపాతాలు విషాదగాథలు

మన్యంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న జల పాతాల వెనుక అంతులేని విషాదగాథలెన్నో ఉన్నాయి. అక్కడ జరుగుతున్న ప్రమాదాల్లో ఏటా పలువురు మృత్యువాత పడుతున్నారు.

- సెంటర్‌స్ప్రెడ్‌లో..

సకాలంలో నాడు-నేడు

- జాప్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు
- జిల్లాకు 120 పాఠశాల భవనాల మంజూరు
- డీఈవో రమేష్

8లో





భవిష్యత్‌కు 'భాష'ట

- విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలు పెంపే లక్ష్యం
- ఈ నెల 31 వరకు 'లెర్న్ ఏ వర్డ్ ఏ డే'అమలు

సెంటర్‌స్ప్రెడ్‌లో..

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- మూడు జిల్లాల పార్టీ నేతలతో వైవీ సుబ్బారెడ్డి సమీక్ష

- 2లో



నేతలతో మాట్లాడుతున్న ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

అంగన్‌వాడీలకు హంగులు

- జిల్లాలో 129 కేంద్రాలకు కొత్త భవనాలు
- ఒక్కో భవనానికి రూ.13.50 లక్షలు
- మరో రూ.2.50 లక్షలతో ఆట సామగ్రి సరఫరా



సీతపల్లి అంగన్‌వాడీ కేంద్రం

రంపచోడవరం: విరిగిన గచ్చులు, బీటలు వారిన గోడలు, వెలిసిపోయిన రంగులతో అధ్వానంగా ఉన్న అంగన్‌వాడీలకు మహర్దశ పట్టింది. నాడు-నేడు పథకంలో వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాత భవనాల స్థానంలో కొత్తవాటిని నిర్మించనున్నారు. పాడేరు గిరిజన సంక్షేమ శాఖ డివిజన్ పరిధిలో 41 అంగన్‌వాడీలకు రూ.5.52 కోట్లు, అరకు డివిజన్‌లో 88 కేంద్రాలకు రూ.11.88 కోట్లు మంజూరయ్యాయి. రంపచోడవరం డివిజన్‌లో ఒక అంగన్‌వాడీ కేంద్రం భవన మరమ్మతులు, ఆటసామగ్రికి రూ.5 లక్షలు మంజూరు చేశారు.

అన్ని సౌకర్యాలు: ఒక్కో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.13.50 లక్షలు కేటాయించారు. పిల్లలు ఆడుకునేందుకు మరో రూ.2.50 లక్షలతో ఆటసామగ్రి, ఆహార పదార్థాలు,పాలు నిల్వ చేసేందుకు ఫ్రిజ్‌లు ఏర్పాటు చేస్తారు. మరమ్మతులు చేసే కేంద్రాల్లో మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, రన్నింగ్ వాటర్, రక్షిత మంచినీటి ప్లాంట్, రంగులు, గ్రీన్ చాక్ బోర్డులు, ఫ్యాన్లు ఏర్పాటు చేయనున్నారు. అంగన్‌వాడీ భవనాలకు సంబంధించిన పనుల పర్యవేక్షణ బాధ్యతను ఎంపీపీ పాఠశాలల హెచ్‌ఎంలకు అప్పగించారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఒక్క సీతపల్లి ఎంపీపీ పాఠశాల వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి మాత్రమే నిధులు మంజూరైనట్టు గిరిజన సంక్షేమ ఈఈ డేవిడ్‌రాజు తెలిపారు.

మండలాల వారీగా కొత్త భవనాల నిర్మాణానికి మంజూరైన నిధులు

మండలం	అంగన్ వాడీలు	నిధులు (రూ.ల్లో)
పాడేరు	04	54లక్షలు
జి.మాడుగుల	12	1.62 కోట్లు
చింతపల్లి	11	1.48కోట్లు
జీకే వీధి	07	94లక్షలు
కొయ్యూరు	07	94లక్షలు
అనంతగిరి	04	54లక్షలు
అరకువేలి	09	1.21కోట్లు
డుంబ్రిగుడ	28	3.78కోట్లు
హుకుంపేట	09	1.21కోట్లు
పెదబయలు	26	3.51 కోట్లు
ముంచంగిపుట్టు	12	1.62కోట్లు

పనులు ప్రారంభం



సీతపల్లి అంగన్‌వాడీ కేంద్రం మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. కేంద్రంలో అన్ని మౌలిక వసతులు కల్పించనున్నారు. హెచ్‌ఎం, విద్యా కమిటీ చైర్మన్, ఇద్దరు సభ్యులు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, ఇంజినీర్ ఉమ్మడి అకౌంట్‌లో నిధులు జమచేస్తారు. పూర్తి స్థాయి అనుమతులతో నిధుల ఖర్చు జరుగుతుంది. సీతపల్లి కేంద్రానికి రూ.5లక్షలు కేటాయించారు. దీనిలో రూ.2.50 లక్షలు మరమ్మతుల కోసం,మిగిలిన నగదు పిల్లల ఆటవస్తువుల కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

– ఎస్.రత్నకుమారి, సీతపల్లి ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం

పనుల ప్రగతి ప్రకారం నిధులు

కొత్త భవనాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయి. పనుల ప్రగతి ప్రకారం నిధులు విడుదల జరుగుతుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నారు.

– డి.వి.ఆర్.ఎం.రాజు,
గిరిజన సంక్షేమశాఖ ఈఈ, పాడేరు

న్యూస్‌రీల్

30న వైఎస్సార్ క్రీడాపాఠశాలలో ప్రవేశానికి ఎంపికలు

సాక్షి,పాడేరు : డాక్టర్ వైఎస్సార్ క్రీడా పాఠశాలలో ప్రవేశానికి జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 30న రాష్ట్ర స్థాయి ఎంపిక ఉంటుందని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహనరావు తెలిపారు. గత నెల 19 నుంచి 21వ తేదీ వరకు స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలో అరకులోయకు చెందిన మాదల సూర్యప్రభ, పాడేరుకు చెందిన అరకు జయంతిలు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వీరిద్దరూ ఈనెల 30న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎంపికకు హాజరు కావాల్సి ఉంటుందని చెప్పారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల స్టడీ సర్టిఫికెట్, కాండక్ట్, ఆధార్ కార్డు, ఆరు పాస్‌ఫొటోలతో హాజరు కావాలని సూచించారు. ఆ ఇద్దరు విద్యార్థులు ఈ నెల 28న పాడేరులోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

26న సింహగిరిపై సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



శ్రావణలక్ష్మి

సింహాచలం: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఈనెల 26న సింహగిరిపై సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్టు ఈవో డి.భ్రమరాంబ తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటల నుంచి సింహగిరిపై ఉన్న నృసింహ మండపంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తామన్నారు. వ్రతాల్లో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రి, ప్రతిమ, ప్రసాదాన్ని దేవస్థానమే ఉచితంగా అందజేస్తుందని పేర్కొన్నారు. వ్రతాలకు వచ్చే మహిళలకు కొండ దిగువ నుంచి సింహగిరి పైకి, కిందకి దేవస్థానం బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. వ్రతాల అనంతరం మహిళలందరికీ స్వామి దర్శనం ఉచితంగా కల్పిస్తామన్నారు.

ఉపాధి పనులపై మరింత దృష్టి

కలెక్టర్‌కు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సూచన



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సతీష్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

సాక్షి,పాడేరు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలులో అల్లూరి సీతారామరాజు జిల్లా కొంత వెనుకబడి ఉందని, 87 శాతం మాత్రమే సాధించిందని సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఇటీవల వరదలు సంభవించడం ఒక కారణం అయినప్పటికీ మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్‌కు సీఎం సూచించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు ఎస్పీలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వేతనదారులకు సగటు వేతనం రూ.205గా ఉందని, దీనిని రూ.240కు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే భవనాల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, వైఎస్సార్

మిగతా 2వ పేజీలో ▶

ఏజెన్సీలో హస్తకళల అభివృద్ధికి కృషి

రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



మహిళలకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

రంపచోడవరం: ఏజెన్సీలో మహిళా సంఘాల సభ్యుల ద్వారా హస్తకళల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బడిగింజల విజయలక్ష్మి తెలిపారు. రంపచోడవరం మండలంలో బీరంపల్లి, వెలమలకోట, కొమరవరం గ్రామాల్లో హస్తకళలపై రెండు నెలలు పాటు శిక్షణ పొందిన

మిగతా 2వ పేజీలో ▶

క్లుప్తంగా...

ఆర్గానిక్ పత్తి రైతులకు రుణాలు

వైఎస్సార్‌క్రాంతిపథం ఏపీడీ శ్రీనివాస్

రాజవొమ్మంగి: సేంద్రియ పద్ధతుల్లో పత్తి పండించే రైతులను ప్రోత్సహిస్తున్నట్టు వైఎస్సార్‌క్రాంతి పథం రంపచోడవరం డివిజన్ ఏపీడీ ఏ.శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మంగళవారం సాక్షితో మాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతుల్లో పత్తి సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్న 1,010 మంది రైతులను ఇప్పటికే గుర్తించామన్నారు. ఫార్మర్స్‌ప్రొడ్యూసర్ గ్రూపుల్లోని (రైతు ఉత్పత్తిదారుల సంఘం) గిరిజన రైతులకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. రాజవొమ్మంగిలో 260 మంది, అడ్డతీగల మండలంలో 550 మంది, గంగవరంలో 130 మంది, వై. రామవరం మండలంలో 70 మంది రైతులు ఎంపికయ్యారన్నారు. వీరందరికీ ఒకటి రెండు రోజుల్లో వైఎస్సార్‌క్రాంతిపథం ద్వారా రూ.5వేల నుంచి రూ.7వేల వరకు రూపాయి వడ్డీకే పంట రుణాలు ఇస్తున్నామన్నారు. జీవీకే (గ్రామీణ వికాస కేంద్రం) అనే స్వచ్ఛంద సంస్థ, సెర్ప్ (పేదరిక నిర్మూలనాసంస్థ) సంయుక్తంగా సేంద్రియ వ్యవసాయపద్ధతుల్లో పత్తి సాగు చేపట్టే రైతులను గుర్తించినట్టు చెప్పారు. పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు రాయితీపై విత్తనాలు, కషాయాలు అందజేయనున్నట్టు చెప్పారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

చింతూరు: ప్రభుత్వ విద్యాలయాల్లో స్వచ్ఛంద సంస్థలు మౌలిక సౌకర్యాలు కల్పించడం ఎంతో అభినందనీయమని చింతూరు ఐటీడీఏ పీవో రామశేషు, అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. మాతృభూమి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన బాలికల సెల్ఫ్ మేనేజ్‌మెంట్ వసతి గృహంలో రూ.20 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లు, మినరల్ వాటర్ ప్లాంటును మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం నాడు- నేడు పథకంలో పలు కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. మాతృభూమి కోసం ఏదో చేయాలనే తపనతో ప్రవాసాంధ్రులు సేవాసంస్థలను స్థాపించి విద్యా లయాల అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు.మాతృభూమి సేవాసంస్థ సీఈవో డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పేద పిల్లలకు విద్య, వైద్యం తగిన రీతిలో అందాలన్నదే తమ సంస్థ లక్ష్యమని, ప్రభుత్వం సాధ్యమైనంత వరకు విద్యా లయాల అభివృద్ధికి కృషి చేస్తోందని చెప్పారు. మెడిసిన్ చదవాలని భావించినా పేదరికంతో వెనుకడుగు వేసిన వీఆర్‌పురం మండలం రామవరానికి చెందిన సున్నం అంకిత ఉన్నత చదువులు చదివేందుకు తమసంస్థ సహాయం చేస్తుందని శ్రీకాంత్ తెలిపారు. సీఐ అప్పలనాయుడు, ఎస్ఐయాదగిరి,ప్రిన్సిపాల్ రఘురామ్ పాల్గొన్నారు.

కేజీబీవీల్లో గెస్ట్ ఫ్యాకల్టీలకు దరఖాస్తులు

ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కేజీబీవీ)ల్లో గెస్ట్ ఫ్యాకల్టీల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా అదనపు సమన్వయకర్త బి.శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ ఎంపికలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన మహిళా స్కూల్ అసిస్టెంట్స్, లెక్చరర్స్‌కు తొలి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. వారు లేని పక్షంలో డిగ్రీ, పీజీల్లో 50శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. పోస్టుల వారీగా ఖాళీలను జిల్లాలోని కేజీబీవీ స్కూల్ నోటీసు బోర్డుల్లో పొందుపరిచినట్లు తెలియజేశారు. దరఖాస్తులను ఈ నెల 27వ తేదీలోగా సంబంధిత కేజీబీవీల్లో ప్రిన్సిపాల్స్‌కు నేరుగా అందజేయాలని వివరించారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

మూడు జిల్లాల పార్టీ నేతలతో
వైవీ సుబ్బారెడ్డి సమీక్ష



మాట్లాడుతున్న ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, చిత్రంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైఎస్సార్ సీపీ విశాఖ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల

సీతమ్మధార (విశాఖ ఉత్తర): విశాఖలో ఈ నెల 26న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల పార్టీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూ కన్వెన్షన్ హాల్‌లో జరగనున్న కార్యక్రమంలో సాగర తీరాన్ని పరిరక్షించేందుకు అమెరికాకు చెందిన పార్లే సంస్థతో ఒప్పందం కుదుర్చుకోనున్నారని తెలిపారు. గ్రాడ్యుయేట్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దిగ్గజ మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇచ్చిన 5 వేల మందికి ధ్రువపత్రాలను సీఎం వైఎస్ జగన్ అందించనున్నారని పేర్కొన్నారు. అలాగే ప్లాస్టిక్ రహిత నగరంలో భాగంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు సంబంధించిన స్టాళ్లను సీఎం పరిశీలిస్తారన్నారు. తీరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చి.. స్వచ్ఛ విశాఖకు అడుగులు వేసేందుకు ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్యేలు అదీప్‌రాజ్, వాసుపల్లి గణేష్‌కుమార్, భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకేరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, రాష్ట్ర అదనపు కార్యదర్శులు జి.రవిరెడ్డి, దామా సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనోక్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నానిపాత్రుడు



నాని పాత్రుడును సన్మానిస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

సన్మానించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు రూరల్ : గ్రామ సచివాలయాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాడేరుకు చెందిన లకే నానిపాత్రుడు ఎన్నికయ్యారు. ఏపీ గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయి సమావేశాన్ని మంగళవారం విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడిగా పాడేరు మండలం గొండెలి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లకే నానిపాత్రుడును ఎన్నుకున్నారు. లకే నానిపాత్రుడును మంగళవారం పాడేరులో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు, చింతలవీధి ఎంపీటీసీ సభ్యురాలు గిడ్డి విజయలక్ష్మిలు దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ సచివాలయాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.

ఉపాధి పనులపై మరింత దృష్టి

▶ 1వ పేజీ తరువాయి హెల్త్ క్లినిక్‌లు, నాడు–నేడు కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ పథకాలకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. వీటిపై దృష్టి సారించాలని తెలిపారు. 2వ విడత నాడు–నేడు కింద చేపట్టిన పాఠశాలల పనులు వేగంగా పూర్తి కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహనిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే స్పందనకు కలెక్టర్లు, జేసీలు, రెవెన్యూ డివిజనల్, జిల్లా, మండల అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. ఈ నెల 25న నేతన్న నేస్తం, వచ్చేనెల 22న వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు అందించనున్నామని, లబ్ధిదారుల వివరాలు అందరికీ తెలిసేలా ప్రదర్శించాలన్నారు. సచివాలయ సిబ్బంది సహకారంతో దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ జె.శివ శ్రీనివాసు, ఎస్పీ సతీష్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సుజాత, పంచాయతీరాజ్‌శాఖ ఈఈ జవహర్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గృహనిర్మాణ సంస్థ, డీఆర్‌డీఏ పథక సంచాలకులు, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



పాఠశాల రికార్డులు పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో రామశేషు



పరిశుభ్రత కిట్లను అందచేస్తున్న పీవో రామశేషు

ఐటీడీఏ పీవో రామశేషు

చింతూరు: విద్యార్థులకు ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చింతూరు ఐటీడీఏ పీవో రామశేషు ఆదేశించారు. మంగళవారం ఆయన స్థానిక నర్సింహాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాలలో సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. వరదలకు ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని పీవో ఆదేశించారు.

పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

చింతూరు: ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరమని, దీనికోసం అందరూ పరిశుభ్రత పాటించాలని చింతూరు ఐటీడీఏ పీవో రామశేషు అన్నారు. యూనిసెఫ్ సహకారంతో ఎఫికోర్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కల్లేరు, కుయిగూరు, వీరాపురంలోని 500 కుటుంబాలకు పరిశుభ్రత కిట్లను పీవో చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కిట్ల ద్వారా అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లేరు సర్పంచ్ జటాయి శంకురమ్మ, సంస్థ ఇన్‌చార్జి ధర్మరాజు, కో ఆర్డినేటర్ కాళేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో హస్తకళల అభివృద్ధికి కృషి

▶ 1వ పేజీ తరువాయి మహిళలకు రంపచోడవరం పీఎంఆర్‌సీలో మంగళవారం సర్టిఫికెట్లు, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 29 నుంచి జూన్ 28 వరకు రెండు నెలలు పాటు 40 మంది మహిళలు హస్తకళల్లో శిక్షణ పొందినట్టు తెలిపారు.రాష్ట్రంలో 17 లేపాక్షి షాపులు ఉన్నట్టు తెలిపారు. పది లక్షల మంది మహిళలు తాము తయారు చేసిన ఉత్పత్తులను మార్కెట్ చేస్తున్నారని చెప్పారు. ఏజెన్సీలో శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన హస్తకళలను లేపాక్షి ద్వారా మార్కెట్ చేయనున్నట్టు చెప్పారు. శిక్షణ పొందిన వారికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించనున్నట్టు తెలిపారు. కేంద్ర హస్తకళల అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీకి అధికసంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని, కొత్త ఉత్పత్తులు తయారు చేసి టూరిస్టులకు విక్రయించవచ్చని సూచించారు.శిక్షణ పొందిన మహిళలకు హస్తకళలు తయారు చేసేందుకు రూ.10వేలు విలువైన కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్‌లూమ్ మాజీ డైరెక్టర్ చంద్రమౌళి, ఎం.దిలీశ్వరరావు, డిప్యూటీ మేనేజర్ బి.శైలజ, వెలుగు ఏపీఎం అపర్ణ, ప్రసాద్, డీసీసీబీ మేనేజర్ యాసింగ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని చీమలాపల్లి గ్రామంలో నివాసముంటున్న కె. నాగేశ్వరరావు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసై కుటుంబానికి పోషించుకోలేక నాగేశ్వరరావు మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని అతని భార్య లక్ష్మి అచ్యుతాపురం పోలీస్‌స్టేషనలో ఫిర్యాదు చేశారు.

అదుపు తప్పిన లారీ... డ్రైవర్‌కు గాయాలు

కశింకోట : నూతలగుంటపాలెం శివారు అచ్యుతాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ గాయపడినట్టు స్థానికులు తెలిపారు. యలమంచిలి నుంచి అనకాపల్లి వైపు వస్తున్న లారీ అదుపు తప్పి జాతీయ రహదారిపై డివైడర్ మీద నుంచి అవతల రోడ్డు బేలో వాహనాల పార్కింగ్ స్థలం వైపు దూసుకు వచ్చి ముందు టెలిఫోన్ స్తంభాన్ని, పక్కనున్న మరో లారీని పక్కగా ఢీకొని ఆగింది. దీంతో లారీ డ్రైవర్ గాయపడ్డాడు. వివరాలు తెలియరాలేదు. లారీ ముందు భాగం దెబ్బతింది.

అంగన్‌వాడీ ఆయాతో అనుచిత ప్రవర్తన

ఇద్దరి అరెస్టు

చీడికాడ : మండలంలోని మంచాలకు చెందిన అంగన్‌వాడీ ఆయాతో అనుచితంగా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ సుధాకరరావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయాపై గ్రామానికి చెందిన బోను శ్రీరామమూర్తి, పట్నాల ప్రకాస్ అనే వ్యక్తులు చేయిపట్టుకుని అనుచితంగా ప్రవర్తించినట్టు ఆయా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి మంగళవారం ఇద్దరినీ అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం మార్చురీకి తరలింపు

కశింకోట : కశింకోట వద్ద శారదానదిలో కనుగొన్న గుర్తు తెలియని మృతదేహాన్ని మంగళవారం వెలికి తీసి అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచినట్లు హెచ్‌సీ టి. అప్పలకొండ తెలిపారు. నది ఎగువ ప్రాంతం నుంచి మృతదేహం కొట్టుకొని వచ్చి ఇక్కడి తుప్పల్లో చిక్కుకోవడంతో సోమవారం పోలీసులు స్థానికుల సమాచారం మేరకు కనుగొన్న సంగతి తెలిసిందే. మంగళవారం మృతదేహాన్ని వెలికితీశారు. మృతుని వయస్సు సుమారు 50 ఏళ్లు ఉంటుందని, మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వస్తుందన్నారు. వివరాల కోసం ఇతర పోలీసు స్టేషన్లకు సమాచారం ఇచ్చి వాకబు చేస్తున్నామన్నారు. కేసు విచారణలో ఉందన్నారు.

కుటుంబ సభ్యులకు సంతోష్ అప్పగింత

ఎంవీపీ కాలనీ (విశాఖ తూర్పు): మానసిక సమస్యలు కారణంగా కుటుంబానికి దూరమైన సంతోష్ అనే యువకుడిని రెడ్‌క్రాస్ ప్రతినిధి మురళితోపాటు త్రీటౌన్ పోలీసులు అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మానసిక స్థితి బాగోకపోవడంతో యలమంచిలి ప్రాంతానికి చెందిన సంతోష్ కొంతకాలంగా రాష్ట్రమంతా తిరుగుతున్నాడు. వరంగల్‌లో కొంతకాలం ఉన్న అతను గత నెలలో నగరానికి వచ్చాడు. ఆర్కేబీచ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అక్కడి వారు 100కు సమాచారం అందించారు. దీంతో అతనిని పోలీసులు పెదవాల్తేర్‌లోని రెడ్ క్రాస్ సొసైటీకి తరలించారు. పోలీసు విచారణలో యలమంచిలికి చెందిన వ్యక్తిగా గుర్తించడంతో సంతోష్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వేర్వేరు కేసుల్లో భారీ ఎత్తున గంజాయి పట్టివేత

ఐదుగురు అరెస్టు

హుకుంట: మండలంలోని దిగుడుపుట్టు జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 493 కేజిల గంజాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దిగుడుపుట్టు జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం వాహానాలు తనిఖీలు చేస్తుండగా పెదబయలు ప్రాంతాం నుంచి గంపరాయి మీదుగా వస్తున్న బోలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 493 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. గంజాయితో పాటు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామని, వీరిలో పెదబయలు మండలం చేదుపుట్టు గ్రామానికి చెందిన కొర్ర మహేశ్వరరావు, కాంతరావు, అనంతగిరి మండలం పినకోట గ్రామానికి చెందిన మురళీకృష్ణలను అరెస్టు చేసినట్టు తెలిపారు.

140 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్టు

సాక్షి, పాడేరు : జి.మాడుగుల రోడ్డులో మంగళవారం వాహనాలు తనిఖీ చేయగా రెండు జీపుల్లో అక్రమంగా తరలిస్తున్న 140 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశామని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పాడేరు సీఐ సంతోష్‌కుమార్, ఎస్‌ఐ టి.సురేష్‌కుమార్ తెలిపారు. జి.మాడుగుల మండలానికి చెందిన సాగెని చైతన్య, తమర్భ మాణిక్యం నాయుడులను గంజాయి కేసులో అరెస్టు చేశామని, రెండు వాహనాలను సీజ్ చేయడంతో పాటు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని వారు తెలిపారు.

రెండు ఆటోల్లో 100 కిలోల గంజాయి పట్టివేత

చీడికాడ : చిన కోనాం గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం రెండు ఆటోల్లో గంజాయిని గుర్తించి రెండు ఆటోలు సీజ్ చేసినట్టు ఎస్‌ఐ సుధాకరరావు తెలిపారు. చిన కోనాం సమీపంలో రోడ్డు అంచు తుప్పల్లో రెండు ఆటోలు నిలిచి ఉన్నట్టు అందిన సమాచారం మేరకు వెళ్లి పరిశీలించగా ఏపి 31డబ్ల్యు 4420, ఏపి05టిబి 5147 అనే రెండు ఆటోలను గుర్తించామన్నారు. వాటిని పరిశీలించగా వెనుక సీట్లు క్రింద చిన్న చిన్న ప్యాకెట్లలో ఒక్కో ఆటోలో సుమారు 50 కిలోల చొప్పున 100 కిలోల గంజాయి ప్యాకెట్లు గుర్తించి ఆటోలను సీజ్ చేశామన్నారు. ఈ ఆటోల నంబర్లు బట్టి పరిశీలిస్తే విశాఖ మహారాణిపేటకు చెందినవిగా గుర్తించి ప్రత్యేక బృందాలను పంపించామన్నారు.

170 కిలోల గంజాయి పట్టివేత

మాడుగుల : ఘాట్‌రోడ్ జంక్షన్‌లో మంగళవారం 170 కిలోలు గంజాయిని మాడుగుల పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ దామోదర నాయుడు కథనం ప్రకారం ఘాట్‌రోడ్ జంక్షన్ రోడ్డులో వాహనాలు తనిఖీలు చేపట్టుతుండగా జంక్షన్ సమీపంలో పాడేరు రోడ్డులో ఆగి ఉన్న కారులో గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయిని, కారును స్వాధీనం చేసుకున్నామని, రవాణాదారులు పట్టుబడలేదని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి


సతీష్ (ఫైల్)


మునగపాక : అల్లారుముద్దుగా పెరిగిన కొడుకు అర్ధంతంగా వెళ్లిపోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వివరాలివి. మునగపాక గ్రామానికి చెందిన ఆడారి చిన నాగేశ్వరరావు–నాగమణి దంపతులు కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ దంపతుల ఒక్కగానొక్క కుమారుడు సతీష్(24) స్థానికంగా ప్రైవేటు నెట్‌వర్క్‌లో పనిచేస్తున్నాడు. సోమవారం సమీపంలోని అచ్యుతాపురంలో పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన సతీష్‌ను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు. తమకు దిక్కెవరంటూ కన్నీటిపర్వంతమయ్యారు. అందివస్తాడనుకున్న కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. గ్రామంలో అందరితో సరదాగా గడిపే సతీష్ మృత్యువాతకు గురికావడంతో స్నేహితులు ఆవేదన చెందుతున్నారు. సతీష్ మృతదేహాన్ని అనకాపల్లి జాతీయ రహదారి నుంచి బైక్‌ల ర్యాలీతో మునగపాక తీసుకువచ్చారు. మునగపాకలో మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు జరిపారు.

ఇప్పగరువులో వింత వ్యాధితో ఏడు మేకలు మృతి


వింత వ్యాధితో మృతి చెందిన మేకలు

దేవరాపల్లి : గిరిజన పంచాయితీ వాలాబు శివారు ఇప్పగరువులో వింత వ్యాధితో రెండు రోజుల వ్యవధిలో ఏడు మేకలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన బలిజ ఆంజనేయులుకు చెందిన ఐదు మేకలు సోమవారం రాత్రి, మంగళవారం సాయంత్రం మరో రెండు మేకలు మృత్యువాతపడ్డాయి. జీవనాధారమైన మేకలు మృతి చెందడంతో బాధిత గిరిజనులు బోరున విలపిస్తున్నారు. మేకలు మృత్యువాత పడిన సమయంలో పొట్ట పొంగడం, మగతగా ఉంటూ చనిపోయే ముందు పెద్దగా అరుస్తూ నిమిషాల వ్యవధిలోనే మరణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై మండల పశువైద్యాధికారి ఎ. అలేఖ్యను వివరణ కోరగా పాముల మందు, లివర్ టానిక్ ప్రైవేటుగా కొని మోతాదుకు మించి తాగించడం వల్లనే ఇలా జరిగి ఉంటుందని ఆమె ప్రాథమికంగా నిర్ధారించినట్టు తెలిపారు. గ్రామంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి మేకలు మృత్యువాత పడడానికి కారణాలను తెలుసుకుంటామన్నారు. మృతి చెందిన మేకలు విలువ సుమారు రూ.లక్ష మేర ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత గిరిజన కుటుంబం కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్ మృతి


జాతీయ రహదారిలో లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు

అనకాపల్లిటౌన్ : వివాహానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై ఫొటో గ్రాఫర్ మృతి చెందాడు. మరో ఫొటోగ్రాఫర్ తీవ్ర గాయాలతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ట్రాఫిక్ ఎస్‌ఐ రమేష్ తెలిపిన వివరాలివి. అనకాపల్లి జాతీయ రహదారి ఎస్‌ఆర్ బంక్ సమీపంలో అగి ఉన్న లారీని నర్సీపట్నం నుంచి అనకాపల్లి వస్తున్న కారు వేనకగా ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న గవరపాలేనికి చెందిన ఫొటో గ్రాఫర్లు పాలమరశెట్టి కుమార్(27), దాడి అరవింద్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చేర్చి ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పాలమరశెట్టి కుమార్ మంగళవారం మృతి చెందాడు. దాడి అరవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ చెప్పారు. వృత్తి రిత్య ఫొటోగ్రాఫర్లు అయిన కుమార్, అరవింద్ నర్సీపట్నంలో జరిగిన ఒక వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు.


వైఎస్సార్‌సీపీ నేత మృతికి సంతాపం

యలమంచిలి: పులపర్తి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఈటి మోహన్‌రావు సోమవారం రాత్రి ప్రమాదవశాత్తూ తన వ్యవసాయ భూమిలోవున్న నేలబావిలో జారి పడి మతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలిసిన వెంటనే మంగళవారం ఎంపీపీ బోదెపు గోవింద్, పులపర్తి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు గొంతిన నాగేశ్వరరావు, సీహెచ్‌వీ దేవర (చిన్నా మాస్టారు), సుంకర కొండబాబు,బుల్లిబాబు, నూకేశ్వరరావు తదితరులు మోహన్‌రావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గతంలో ఆయన సతీమణి ఈటి సత్యప్రభ ఈ గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. మోహన్‌రావు కుటుంబ సభ్యులను నాయకులు ఓదార్చారు. మృతుడు మోహన్‌రావుకు ఇద్దరు కుమారులు. మంగళవారం గ్రామస్థులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, బంధువులు, కుటుంబసభ్యుల సమక్షంలో మోహన్‌రావు అంతిమయాత్ర అశ్రునయనాల మధ్య జరిగింది.

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడంపై వివాదం

రావికమతం : కొత్తకోట మెయిన్ రోడ్డులో బీఎన్ రోడ్డును ఆనుకుని రాత్రికి రాత్రి చేపడుతున్న పక్కా కట్టడం వివాదానికి దారి తీసింది. ఇది ప్రభుత్వ స్థలమని, కట్టడాన్ని ఆపాలని పలువురు నాయకులు, గ్రామస్తులు శంకర్రావు, రామచంద్రావు, కోట సత్యనారాయణ, ఎద్దు అప్పారావు తదితరులు అక్కడ పనులు చేస్తున్న కూలీలను ప్రశ్నించారు. దీంతో ఆ స్థలం తనదని, రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నానంటూ నిర్మాణదారు పందల దేవ అడ్డు తగిలారు. రికార్డులు చూపారు. అయితే అవన్నీ తప్పుడు సర్వే నంబర్లుతో చేసిన రికార్డులని, ఆ స్థలం రెవెన్యూ స్థలమని వీరంతా గట్టిగా ప్రశ్నించడంతో ఇరు వర్గాల మధ్య తోపులాటలు జరిగాయి. బుధవారం సర్వేయర్ వచ్చి కొలతలు వేసే వరకూ పనులు ఆపాలని సర్పంచ్ కోన లోవరాజు వచ్చి చెప్పడంతో వివాదం సద్దు మణిగింది. కాగా రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలకు ఆక్రమణదారులు పాత స్టాంపు పేపర్లతో డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేసుకుని, కబ్జాలకు పాల్పడుతున్నారని, వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సచివాలయ సిబ్బందిపై డీపీవోకు ఫిర్యాదు


తెరవని జోగంపేట సచివాలయం

నర్సీపట్నం : విధి నిర్వహణలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై వైస్ ఎంపీపీ నాగమణి భర్త జె.స్వామినాయుడు మంగళవరం జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. వివరాలివి. నియోజకవర్గంలోని గొలుగొండ మండలం జోగంపేట సచివాలయ సిబ్బంది మంగళవారం వ్యవహారించిన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. సిబ్బంది ఉదయం 10 గంటలకు విధులకు హాజరు కావాల్సి ఉండగా సమయం 10.45 గంటలు దాటినా సచివాలయం తెరవలేదు. వివిధ పనుల మీద అప్పటికే సచివాలయానికి వచ్చిన సిబ్బంది వెనుతిరిగారు. ఈ సచివాలయంలో 11 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తుండగా, కేవలం ముగ్గురు మాత్రమే 10.45 గంటలకు సచివాలయానికి వచ్చారు. అయితే వారు కూడా సచివాలయం తలుపులు తియ్యకుండా కబుర్లు చెప్పుకుంటున్నారు. దీంతో పలువురు అసహనానికి గురయ్యారు. దీంతో సిబ్బంది తీరుపై వైస్ ఎంపీపీ నాగమణి భర్త స్వామినాయుడు నేరుగా జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. డీపీవో ఆదేశాలతో ఈవోపీఆర్‌డీ రఘు సచివాలయానికి వచ్చి విచారణ చేపట్టారు. విధులకు ఆలస్యంగా రావడంపై సిబ్బందితో లిఖితపూర్వకంగా సంజాయిషీ తీసుకున్నారు. ఈ విషయమై జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణిని వివరణ కోరగా, ఈవోపీఆర్‌డీని విచారణకు ఆదేశించానని, విధులకు ఆలస్యంగా వచ్చిన సచివాలయం సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE

■ Ready to occupy New 2 B/R 1127 Sft. Flat with Parking at Atchutapuram Rs 25 Lakhs. Loan Available & VUDA Approved Plot for Sale at ATCHUTAPURAM. Ph : 95507 37266 [V- 1388]

■ 2BHK 1000Sft., 3BHK 2000 Sft. all amenities. Under Constructions at Anits Engg. College., Tagarapuvalasa. 7306657599, 6305223737 [G-4980]

■ రెడి టు ఆక్యూపై న్యూ ఫ్లాట్స్ 2 bhk 1170 & 1050 sft,N/F,S/F, మెయిన్‌రోడ్ శీలానగర్, అయ్యప్పస్వామిటెంపుల్ Back, Nearby 150 Meters రీజనబుల్ ప్రైస్. 94940 12169 [G-4998]

PLOT FOR SALE

■ GVMC పరిధిలో 5 లక్షలకే 116 గజాలు స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో, దువ్వాడకి 9 కి.మీ.లో, అనకాపల్లి 7 కి.మీ.లో డైరెక్ట్ పార్టీ సేల్. ఫోన్ : 62810 62644 [V- 5200]

■ విశాఖపట్నంలో నేషనల్ హైవేపై అనుకొని 16 లక్షలకే 2BHK ఫ్లాట్స్ కలదు. లోన్స్ సౌకర్యం కలదు. 10,000/- రెంట్ ఇవ్వబడును. ఫోన్ : 99665 72345, 77807 93661 [V- 5203]

■ 6,50,000/కే వైజాగ్ సిటీకి అతి చేరువలో సొంత ఇంటి స్థలం, మంచి ఇన్వెస్ట్‌మెంట్ & ఎక్కువ రిటర్న్స్ పొందే అవకాశాం. ఫోన్ : 96526 35807 [V-585]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]

■ బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నది మా డబ్బుతో విడిపించి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. వెండి కూడా కొనబడును. ✆ 88978 87700 [B-773]

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర।। 9603055647, 7995392747 [G-557]

CHANGE OF NAME

■ I, Alluri Sai Satya Krishna Sreeharsha S/o A Gopala Krishna born on 23-05-2000 residing at 9-168-1-13, Akshaj Arcade, Flat No: 404 Kommadi, Madhurawada, have Changed my name to A S S K Sreeharsha vide affidavit dated 20-08-2022 at Visakhapatnam. [HA-4255]

FOR SALE

■ ప్రముఖ రన్నింగ్‌లో వున్న, మంచి లాభాలతో వున్న సంస్థను (Good Will) తో సహ అమ్మకమునకు సిద్ధంగా కలదు. సెల్: 9392733188 [S-1176738]

■ హాస్పటల్‌కు సంబంధించిన మంచాలు (50) పరుపులు, ACలు(3), ఫ్రిడ్జి, Office పర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు, డోర్లు మరియు 50 మందికి సరిపడ వంటసామాన్లు, అమ్మకమునకు సిద్ధంగా కలవు. సెల్: 9392733188 [S-1176739]

OLD AGE HOME

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 98487 99968 [V-11215]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం।। Ex, 5 సం।। వారంటీ కలదు. [V-791214]

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్ అన్ని కంపెనీలు రిపేర్ చేయబడును. 5 సం।।లు వారంటీ. [V-5206]

Wanted

■ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేయుటకు 10th పాసైన మేల్ / ఫిమేల్ సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గంటలు డ్యూటీ, 26 రోజులకి జీతం : 12,000/- PF + ESI కలదు. ఫోన్ : 99488 42054, 80197 26164 [V-1391]

■ వృద్ధులను, బెడ్ పేషెంట్‌లను పక్షవాతం ఉన్నవారిని వారి ఇంటివద్దనే ఉంటూ చూసుకొనుటకు ఆడ మరియు మగ ఆయాలు, కేర్‌టేకర్స్, నర్సులు విజయవాడ కావలెను. జీతం 12K - 25K ✆ 91608 35559, 78158 35561 [B-363]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784286]

■ Power Media Event Management Hiring Marketing Managers with Good Communication Skills Any Degree, MBA (Male & Female). Ph : 98851 29483, 99498 48943 [V-791148]

■ Wanted Telecallers (Female) Team Leader for Digital Media Promotion Company. Qlf : Degree, Exp. Min One Year. Salary : 10k to 25k + Incentives . Ph : 99859 27377 [V-791149]

■ NAD జంక్షన్ ఆఫీసులో పనిచేయుటకు Male & Female జీతం మరియు కమీషన్ Basic మీద కావలెను. ఫోన్ : 77802 93389, 93904 57672 [V-1147]

■ సాయికృష్ణ రెస్టారెంట్ & బార్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న Chinese కుక్స్ కావలెను. శాంతిపురం, విశాఖపట్నం. ఫోన్ : 97001 81717, 94949 18176 [V-749997]

■ రోజుకి 4 గం।।లు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. జీతం : 8K to 10K + ఇన్సెంటీవ్. ఫోన్ : 74165 10738 [V-749995]

■ విశాఖపట్నంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (Ex.Servicemen) అర్జెంటుగా కావలెను. మంచి జీతం కలదు. ఫోన్ : 72078 98535, 86860 31666 [V- 9585]

■ Wanted Male Vice Principal, Marketing incharges, and marketing Team Leaders. Salary Upto : Rs. 16,000/-, Qualification and Degree, Job Location: Vizag & Gajuwaka. Contact: 8008557071, 8008556073 [G-3537]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k - 30k. ఫోన్: 9640258899 / 9640198899. [H-783623]

■ Snacky Squirrels fmcg Brand requires sales executives (Retail store sales, Distribution handling, Client relationships), Young and dynamic should have 2 wheeler, Must be digitally proficient. Should speak and write English. Retail sales experience 1-2 years. Salary Negotiable. For more brand information visit : snackysquirrels.com. Email your CV and Contact details : Hello@snackysquirrels.com [S-1176740]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు


సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ జాహ్నవి

గూడెంకొత్తవీధి: వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టడంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ జాహ్నవి అన్నారు.మండలంలోని దుక్కరిపాలెం గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకం వలన పంటలకు నష్టాలు కలిగే అవకాశం ఉందన్నారు. సేంద్రియ పద్ధతితో వరి సాగు చేపడితే అధిక దిగుబడులు సాధ్యమన్నారు. ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. వ్యవసాయశాఖ ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉద్యానవన శాఖ అధికారి బాలకర్ణ, వ్యవసాయశాఖ అధికారి మధుసుదన్, తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి


మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖాధికారి లీలాప్రసాద్

హుకుంపేట: వాహనచోదకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి లీలాప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. వాహనచోదకులు, జీపు, ఆటో, కారు డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ చేయించుకునేందుకు ముందుగా మీ-సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకొని, ఆన్‌లైన్‌లో పరీక్ష రాసి, రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవ్ టెస్ట్ చేయించుకొని, లైసెన్స్ పొందాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చర్యలు, జరిమానాలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

ఎస్‌బీఐ సేవలపై అవగాహన రేపు


వై.రామవరంలో తహసీల్దార్ సుధాకర్‌ను కలిసిన ఎస్‌బీఐ అధికారులు


వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామ పీహెచ్‌సీ వద్ద గురువారం సాయంత్రం ఏలేశ్వరం భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌బీ) బ్రాంచి ఆధ్వర్యంలో రాత్రి శిబిరం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బ్రాంచి చీఫ్ మేనేజరు నూతన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మండలంలో పర్యటించి, తహసీల్దార్ కె.సుధాకర్, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఏపీఎం మధుబాబు, ఎస్‌ఐ గంట పృథ్వీ తదితర అధికారులను, ఆదర్శ రైతులను, పలువురు ప్రముఖులను కార్యక్రమానికి ఆహ్వానించారు. స్టేట్ బ్యాంకు అందిస్తున్న సేవలపై కళాజాత కార్యక్రమంద్వారా రైతులకు అవగా హన కల్పిస్తామని చీఫ్ మేనేజర్ నూతన్‌కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏలేశ్వరం బ్రాంచి ఫీల్డు ఆఫీసర్ కె.వెంకటేశ్వరరావు, వై.రామవరం బ్రాంచి మేనేజర్ యు.నాగరాజు, క్యాష్ ఆఫీసర్ దీపక్, క్యాషియర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలు


విద్యార్థులకు రక్తపరీక్షలు చేస్తున్న సిబ్బంది

కొయ్యూరు: ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలల్లో సికిల్ సెల్ ఎనీ మియా, తలసేమియాను గుర్తించేందుకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి దశ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారికి రెండో దశ పరీక్షను విశాఖలో నిర్వహిస్తారు. అక్కడ సికిల్‌సెల్ ఎనీమియాగా నిర్ధారణ అయితే వారికి ప్రత్యేక డైట్‌ను అందజేస్తారు. ప్రతీ విద్యార్థికి ఈ పరీక్షలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

ఎస్‌ఐ నాగేంద్రకు ఘన సన్మానం


ఎస్‌ఐ నాగేంద్రను సన్మానిస్తున్న హలియారాణి, సుధాకర్

కొయ్యూరు: మండల కేంద్రంలోని మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ దాసరి నాగేంద్రను చింతపల్లి ఏఎంపీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హలియారాణి మాట్లాడుతూ సారా, గంజాయి నిర్మూలనకు ఆయన విశేష కృషి చేస్తున్నారన్నారు. ఆయన సేవలకు గాను ఇటీవల జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుంచి శౌర్య పతాకం పొందారన్నారు. ఆయన సేవలను కొనియాడారు.

బెల్లం ధరలు

అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు మంగళవారం 128 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	3,870	3,900
రెండో రకం	2,850	3,300
మూడో రకం	2,600	2,800

విశాఖ బులియన్

24 క్యారెట్స్(10 గ్రా.)	రూ.51,230
22 క్యారెట్స్(10 గ్రా.)	రూ.47,000
వెండి(కిలో):	రూ.60,700

చికెన్ ధరలు

చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

బ్రాయిలర్ (లైవ్)	: రూ.117
స్కిన్	: రూ.204
స్కిన్‌లెస్	: రూ.214

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	438.00
విజయనగరం	442.00
శ్రీకాకుళం	442.00

సీఎం జగన్ పాలనలో ఇంటింటా సంక్షేమం

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

ముంచంగిపుట్టు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని జోలాపుట్టు పంచాయతీ కేంద్రంతో పాటు బొంద్రుగూడ, కులబీరు, జప్పారు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిరిజనులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా ప్రాంతాల్లో 345 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. సకాలంలో, సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని, ఎన్నడూ లేని విధంగా అరకు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్‌లు నీలకంఠం, నరసింగరావు, గంగాధర్, ఎంపీటీసీలు కమల, కొండమ్మ, ఎంపీడీవో ఎ.వి.వి.కుమార్, తహసీల్దార్ నర్సమ్మ, ఎస్ఐ రవీంద్ర, ఏపీవో సూరిబాబు, ఏపీఎం దేవమంగ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు గాసిరావు, జగబందు, సోలెమాన్, మూర్తి, తిరుపతి, మణి, అర్జున్, దాసు, పులిరాజు, జయదేవ్, సురేష్, రాంబాబు, దామోదరం, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


జోలాపుట్టులో పథకాల అమలుతీరుపై గిరిజనులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పాల్గుణ

క్లుప్తంగా...

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

అనంతగిరి: స్త్రీ శక్తి భవనంలో ఏపీఎం రమేష్, సీసీలు, వీవోఏలతో ఎంపీపీ శెట్టి నీలవేణి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని సుమారు రూ.8కోట్ల వరకు బకాయిలు ఉన్నట్టు తెలుస్తుందని, రుణాలు రికవరీ చేసి, కొత్త రుణాలను ఇచ్చి డ్వాక్రా సంఘాలు బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎంపీడీవో నగేష్ తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

ముంచంగిపుట్టు: జోలాపుట్టు పంచాయతీ కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలను అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మంగళవారం సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాలుష్యం నుంచి పరిరక్షించుకోవాలన్నారు. ఎంపీపీ సీతమ్మ, ఏటీడబ్ల్యూవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ


పట్టాలను అందజేస్తున్న ఎంపీపీ కుమారి, డీటీ రాజ్‌కుమార్, సర్పంచులు

గూడెంకొత్తవీధి: దేవరాపల్లి పంచాయతీ లక్కవరం గ్రామంలో సాగులు, చీడిగొంది, మెట్టగుడ, పెదపాడు గ్రామాలకు చెందిన 76 మందికి మంగళవారం ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను ఎంపీపీ బోయిన కుమారి అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పోడు భూములపై సాగుచేస్తున్న గిరిజనులకు హక్కు కల్పించడం హర్షణీయమన్నారు. సర్పంచులు బుజ్జిబాబు, రామ్మకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ప్రసాద్, ఆర్ఐ కామేశ్వరరావు, వీఆర్వో చంద్రశేఖర్, వీఆర్ఏ సూర్యనారాయణ, నేతలు నూకరాజు, అరుణ్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఎంపీపీ బోయిన కుమారి, పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీజేపీ, సీపీఐ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, మానుకోవాలని, ఇకపై సహించేది లేదన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

చింతపల్లి రూరల్: బెన్నవరంలో మంగళవారం జరిగిన సమావేశంలో డాక్టర్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్పంచ్ సన్యాసమ్మ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

ఏపీ జెన్‌కోలో స్థానికులకు ఉపాధి కల్పించాలి

గూడెంకొత్తవీధి: ఏపీ జెన్‌కోలో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, జెన్‌కో ఎస్ఈ కేకేవీ ప్రశాంత్‌కుమార్‌ను కోరారు. మంగళవారం సీలేరులో ఎస్ఈ కార్యాలయంలో ఆయనతో సమావేశమయ్యారు. పలు అంశాలపై ఎస్ఈతో చర్చించారు. జెన్‌కో కాంప్లెక్స్‌లో నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సీఎస్ఆర్ నిధులతో కొనసాగుతున్న అంబులెన్స్ సేవలను విస్తరించాలని కోరారు.పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఈ ప్రశాంత్‌కుమార్ స్పందిస్తూ అన్ని అంశాలను జెన్‌కో యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డొంకరాయి పూర్వపు ఈఈ పాపారావు, ఏఈఈ సురేష్‌కుమార్ తదితరులున్నారు.


ఏపీజెన్‌కో ఎస్ఈ, అధికారులతో సమావేశమైన ఎస్టీ కమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరాజు

చురుగ్గా రోడ్డు మరమ్మతు పనులు


పనులు చేయిస్తున్న ఎంపీపీ రాజుబాబు, నేతలు

హుకుంపేట: కామయ్యపేటలో దెబ్బతిన్న ప్రధాన రహదారి మరమ్మతు పనులను ఎంపీపీ కూడా రాజుబాబు మంగళవారం చేయించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సాంబ, బేసు, నాగరాజు, భీమలింగేశ్వరరావు ఆధ్వర్యంలో పిక్కరాళ్లతో గోతులను పూడ్చే పనులు నిర్వహించారు. ఎంపీపీ రాజుబాబు మాట్లాడుతూ త్వరలో కామయ్యపేట రహదారి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, నాయకులు రమేష్, రాంబాబు, చందర్‌రావు తదితరులున్నారు.

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

అరకులోయ రూరల్/అనంతగిరి/డుంబ్రిగుడ/చింతూరు: విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మన్యంలో మంగళవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. విద్యాలయాలు మూతబడ్డాయి. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సురేంద్ర, శ్రీనివాస్, లక్ష్మణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి


శానిటరీ నాప్‌కిన్ తయారీ యంత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

అరకులోయ రూరల్: మండలం కేంద్రంలోని శారదనికేతన్ పాఠశాలకు విశాఖకు ఇన్నర్ వీల్ క్లబ్ ట్రస్ట్ నిర్వాహకులు శానిటరీ నాప్‌కిన్ తయారీ యంత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకురాలు డాక్టర్ అనుపమ మాట్లాడుతూ స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా పర్యావరణ హితమైన నాప్‌కిన్‌లు తయారుచేసే యంత్రాన్ని అందజేశామన్నారు. సుమారు రూ.20వేల విలువచేసే యంత్రం ద్వారా రోజుకు 150 వరకు నాప్‌కిన్‌లు తయారు చేయవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ చిరంజీవి, సురేంద్ర, జయ పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

సాక్షి, పాడేరు: వంతాడపల్లి పంచాయతీ వనగరాయి, అల్లివరం గ్రామాల్లో మినుములూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అమృత స్వచ్ఛంద సంస్థ సహకారంతో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 64 మందికి వైద్య పరీక్షలు చేశారు. 72 మందికి కోవిడ్ బూస్టర్ డోసు వేశారు. సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ ఎలీషా, బీవీఎల్ పాత్రో అవగాహన కల్పించారు.సిబ్బంది భాగ్యవతి, అమృత సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: చిన అగ్రహారం, పెద అగ్రహారం, వాడమామిడి గ్రామాల్లో వైద్యాధికారి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 90 మందికి పరీక్షలు చేసి, మందులు అందజేశారు. అశోక్, దేవినాయుడు తదితరులున్నారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రుల శ్రద్ధ అవసరం

జి.మాడుగుల: జి.ఎం.కొత్తూరులో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం ప్రదీప్‌చంద్ర, డిప్యూటీ వార్డెన్ మోహన్‌బాబు మాట్లాడుతూ పిల్లల చదువు, ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్య అభ్యసించాలని ఆకాంక్షించారు.

ఎంపీడీవోగా జయసాగర్ బాధ్యతల స్వీకరణ


ఎంపీడీవో జయసాగర్‌ను అభినందనిస్తున్న సిబ్బంది

జి.మాడుగుల: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆర్.లోహిత్ జయసాగర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో కె.వెంకన్నబాబుకు రావికమతం మండలానికి ఎంపీడీవోగా బదిలీ అయ్యింది. ఎంపీడీవో లోహిత్‌ను ఈవోపీఆర్డీ రమేష్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

వలంటీర్ల సంఘం నూతన కార్యవర్గం

జి.మాడుగుల: గ్రామ, వార్డు వలంటీర్ల సంఘం మండల నూతన కార్యక్రమం ఎన్నిక స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. మండల అధ్యక్షుడిగా కూర్మరాజు, ఉపాధ్యక్షుడు శోభన్‌బాబు.ప్రధాన కార్యదర్శిగా సురేష్, సహర కార్యదర్శిగా చంటిబాబు, కోశాధికారిగా కొంబాబు, ఉపకోశాధికారిగా పోతురాజుతో పాటు ఆరుగురు సభ్యులను ఎన్నుకున్నారు.

చిన్నారులకు విధిగా టీకాలు

అరకులోయ: గ్రామాల్లోని చిన్నారులు, బాలింతలు విధిగా టీకాలు వేయించుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో జి.విజయకుమారి అన్నారు. హట్టగుడ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, మత్తుపానీయాలు, టీకాలు, పౌష్టికాహారంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు నాగబాబు, విజయలక్ష్మిలు మాట్లాడుతూ యువత మత్తుపానీయాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తం

జి.మాడుగుల: లువ్వాసింగి పంచాయతీలో మంగళవారం నట్టల నివారణ మందులు పంపిణీ శిబిరాన్ని పాడేరు పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజారవికుమార్ పరిశీలించారు.పశు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నట్టల నివారణ మందు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. డాక్టర్ సృజన కుమారి , ప్రకాష్,సాయిరామ్ తదితరులున్నారు.

డుంబ్రిగుడ: కురిడి, సొవ్వ, కొర్రాయి, కితలంగి, అరకు సంతబయలు పంచాయతీల్లో గొర్రెలు, మేకలకు డీవార్మింగ్ మందు వేశారు. త్రినాథరావు, సంజీవ్, జానకి, రమేష్, అనంత్ రావు, అప్పారావు తదితరులున్నారు.

టంగుటూరికి ఘన నివాళి


మర్రిపాలెంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాలేజీ యాజమాన్యం, తదితరులు

కొయ్యూరు/మారేడుమిల్లి/గంగవరం/రాజవొమ్మంగి: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కాలేజీ, మారేడుమిల్లి ఎంపీడీవో కార్యాలయం, గంగవరంలోని తహసీల్దార్ కార్యాలయం, రాజవొమ్మంగి పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రిన్సిపాల్ ఎస్కే హరూన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

డుంబ్రిగుడ: కొల్లాపుట్టులో సర్పంచ్ రామ్మూర్తి మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలియజేస్తే ఎమ్మెల్యే పాల్గుణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

బోరు పనులు ప్రారంభం

అరకులోయ రూరల్: చినలబుడులో బోరు నిర్మాణ పనులను సర్పంచ్ బురిడి ఉపేంద్ర మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు లక్ష్మణ్‌కుమార్, నాయకులు రఘునాథ్, హరి, లైకోన్, జగబందు, రామ్మూర్తి పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం, 24, ఆగస్టు, 2022
సాక్షి

తెలంగాణ చీఫ్ సెక్రటరీని కలిసిన అరకు ఎంపీ



తెలంగాణ చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణలను కలిసిన అరకు ఎంపీ గొడ్డేటి మాధవి

సాక్షి, పాడేరు: తెలంగాణ చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణలను అరకు ఎంపీ గొడ్డేటి మాధవి మంగళవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో పాడేరు ఐటీడీఏ పీవోలుగా పనిచేసిన వీరి సేవలను ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. ప్రధానంగా ఏజెన్సీ వ్యాప్తంగా చేపట్టిన కాఫీ సాగు గిరిజన కుటుంబాల ఆర్థిక ప్రగతికి ఎంతో దోహదం చేసిందన్నారు. నేడు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. వారందించిన సేవలు గిరిజనుల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తుంటాయని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సకాలంలో నాడు-నేడు పనులు

- జాప్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు
- జిల్లాకు 120 పాఠశాల భవనాల మంజూరు
- ఒక్కో పాఠశాలకు రూ.15 లక్షలు
- డీఈవో రమేష్

కొయ్యూరు: నాడు- నేడు రెండో విడత పనులను వెంటనే చేపట్టకుంటే క్రమశిక్షణ చర్యలు తీవ్రంగా ఉంటాయని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) పి.రమేష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. హెచ్‌ఎంల ఖాతాల్లో నిధులు వేసినా పనులను ప్రారంభించకపోవడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణిస్తున్నారని హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ కొయ్యూరులో రెండో విడత నాడు- నేడుకు ఎనిమిది పాఠశాలలు ఎంపికయ్యాయన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ విద్యా శాఖకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. చింతపల్లిలో 85 పాఠశాలల పనులు వేగవంతం చేశారన్నారు. ఇక్కడ ప్రారంభించకపోవడంతో కలెక్టర్ తనను ఆదేశించారన్నారు. 50 బస్తాల సిమెంట్ కొనుగోలుకు అవకాశం ఇచ్చారన్నారు. నిర్లక్ష్యం చేసే ఉపాధ్యాయులపై కనీసం ఎనిమిది నెలల వరకు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారన్నారు.



మాట్లాడుతున్న డీఈవో రమేష్, పక్కన అధికారులు

నాణ్యతలో రాజీ లేదు...

పాఠశాల పనులపై మూడో పార్టీ విచారణ ఉంటుందని డీఈవో తెలిపారు. దీనిలో ఏ మాత్రం నాణ్యత లేదని తేలినా హెచ్‌ఎంతోపాటు సచివాలయ సహాయకులను, జేఈ లేదా డీఈలను బాధ్యులుగా చేస్తారన్నారు. సొంత ఇంటిని ఎలా నిర్మాణం చేసుకుంటామో అలానే పాఠశాలలను చేయించాలన్నారు. మంచి సిమెంట్, ఇనుము వాడాలన్నారు. జిల్లాలో భవనాలు లేని 280 పాఠశాలలకుగాను 110కి భవనాలు మంజూరయ్యాయన్నారు. మరో పది భవనాలను కేంద్రం మంజూరు చేసిందన్నారు. ఒకో భవనానికి రూ.15 లక్షల వరకు కేటాయించారన్నారు. ఫేసియల్ గుర్తింపు ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. వచ్చే నెల నుంచి దీనిపై ప్రభుత్వం కచ్చితత్వంతో ఉంటుందన్నారు. రేవళ్లలో పాఠశాల లేక పిల్లలు పడుతున్న కష్టాన్ని ఎంపీపీ బడుగు రమేష్ డీఈవో దృష్టిలో ఉంచారు. దీనిపై కలెక్టర్‌ను కలిస్తే వెంటనే యు డైస్ ఇచ్చి పాఠశాల ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఆరుగురు ఐఏఎస్ అధికారులున్నారని, ఇంత మంది ఏ జిల్లాలో లేరన్నారు. వారు కూడా రోజుకు రెండు పాఠశాలలను తనిఖీ చేసి నివేదికను తమకే అందజేస్తామని చెప్పారన్నారు. జిల్లా ఏడు నుంచి 77 పాయింట్లకు చేరిందన్నారు. ఎంపీడీవో మేరీరోజ్, ఎంఈవో బోడంనాయుడు, ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్, జేఈ రామకృష్ణ, సర్పంచ్ పిఠా సింహాచలం, సీఆర్పీలు పాల్గొన్నారు.

సీఎంకు జీవితాంతం రుణపడి ఉంటాం



డిప్యూటీ సీఎంను సన్మానిస్తున్న ఏఎన్‌ఎంలు

కె.కోటపాడు: రెగ్యులరైజేషన్ చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని లంకవానిపాలెం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామ సచివాలయాల ఏఎన్‌ఎంలు తెలిపారు. మంగళవారం ఆనందపురంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడును కలిసి పూల మొక్క అందించి దుశ్శాలువాతో సన్మానించారు. హెల్త్ సూపర్‌వైజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్‌లు, నాయకులు

పెదబయలు: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల పరిధిలో ఆర్థిక పరమైన పనుల కల్పనకుగాను రూ.3 వేల కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ వనల్బ సన్యాసి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కాతారి సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం పెదబయలులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి సర్పంచ్‌లతో కలిసి క్షీరాభిషేకం చేశారు. మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన గంపరాయి, అరడకోట, పర్రెడ, రూడకోట నాలుగు గ్రామ సచివాలయాలకు రూ.80 లక్షలు మంజూరైందన్నారు. ఈ నిధులు మంజూరు చేసిన సీఎంతోపాటు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు కృతజ్ఞతలు తెలిపారు. థాంక్యూ సీఎం సార్.. అంటూ, జై జగన్ జైజై జగన్ నినాదాలు చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు వంతాల ఆనందరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంపరాయి సూరయ్య, సర్పంచులు సెగ్గె వెంకటరమణ, కృష్ణారావు, లోయిదాస్, రవిశంకర్, నాయకులు కనకరాజు, తెరవాడ వెంకటరావు, బాలన్న పాల్గొన్నారు.

ధర్మపీఠం సాక్షిగా...

- ప్రమాణం చేసేందుకు వచ్చిన ఎం.కోటపాడు వ్యాపారులు
- వారం రోజుల గడువిచ్చిన చినపాచిల గ్రామ పెద్దలు



ప్రమాణం చేసేందుకు వచ్చిన వ్యాపారులకు ధర్మపీఠం శక్తి ప్రభావాన్ని వివరిస్తున్న గ్రామపెద్దలు



చినపాచిల ధర్మపీఠం (పెద్దరాయి)

రావికమతం: వ్యాపార భాగస్వామి మాటపై నమ్మకం లేకపోయినా.. మరేదైనా విషయంలో అబద్ధమాడినట్లు అనిపించినా.. అటువంటి వారు చినపాచిల ధర్మపీఠం సాక్షిగా సత్య ప్రమాణం చేస్తుంటారు. ఇక్కడ ధర్మపీఠంగా పిలవబడే పెద్దరాయిపై సత్య ప్రమాణాలు చేసేందుకు మంగళవారం మాడుగుల మండలం ఎం.కోటపాడుకు చెందిన ఇద్దరు వ్యాపారులు వచ్చారు. వీరిని గ్రామ పెద్దలు పాడి దాలినాయుడు, సాసుబిల్లి హరిహరరావు, జనపాల వెంకట్రావు, కొమమార ప్రసాద్ వారించారు. ధర్మపీఠం శక్తి ప్రభావం, దానిపై నిలబడి అబద్ధమాడితే వచ్చే నష్టం గురించి చెప్పినా ససేమిరా అనడంతో వారం రోజులు గడువిచ్చి, ఆపై కుటుంబ సమేతంగా రావాలని సూచించారు. వ్యాపార లావాదేవీల విషయంలో ఎం.కోటపాడుకు చెందిన పడాల రాజు, కోట్ని భీమునాయుడులకు పొరపొచ్చలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చినపాచిల ధర్మపీఠం గురించి తెలిసి వచ్చారు.


ధర్మపీఠం చరిత్ర ఇదీ...:

గ్రామ సమీపాన కొండపై చదునైన రాళ్ల మీద కూర్చొని పూర్వం ఋషులు తపస్సు చేసేవారట. కాలక్రమేణా వారు గతించిన పిమ్మట ఆ రాళ్లకు మహిమలున్నాయని గ్రామస్తులు పూజించేవారు. కోరుకున్నవి జరిగేవ ని, అబద్ధమాడిన వారు తీవ్రంగా నష్టపోయేవారని ప్రతీతి. దీంతో వీటిని గ్రామంలోని వేపచెట్టు వద్ద ప్రతిష్ఠించి నిత్య పూజలు చేస్తున్నారు. ఏటా పండగ చేస్తుంటారు. ఇంతవరకు గ్రామంతోపాటు సమీప గ్రామాల్లో 11 మంది స్వల్ప కాలంలోనే ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. వారిలో కొంత మంది తప్పులు ఒప్పుకుని ధర్మపీఠానికి పూజలు చేసి వెళ్లారని గ్రామపెద్దలు చెబుతున్నారు.

సింధూర వర్ణ కాంతులు..

ప్రకృతి అందాలకు నిలయమైన ఏజెన్సీలో సూర్యాస్తమయం దృశ్యాలు అందరిని ఆకర్షిస్తుంటాయి. మత్స్యగెడ్డపై ఒడిశా ప్రభుత్వం నిర్మించిన పెదబయలు బ్రిడ్జి ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ఎర్రబడ్డ ఆకాశం అందాలు చూపరులను కనువిందు చేశాయి.


\- పెదబయలు



పెదబయలు బ్రిడ్జి సమీపంలో ఆకాశ వర్ణం

మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం సింధూరం వర్ణంలోకి మారి ప్రకృతి ప్రియుల్ని పరవశింపజేసింది. సాయంత్రం వర్షం కురిసిన తర్వాత ఆరున్నర గంటల ప్రాంతంలో బుచ్చెయ్యపేటలో ఈ అద్భుత దృశ్యం అవిష్కృతమైంది.

\- బుచ్చెయ్యపేట



బుచ్చెయ్యపేటలో సింధూర వర్ణంలో ఆకాశం

హెచ్‌పీసీఎల్‌కు భారీ యూనిట్



సర్వీస్‌రోడ్డులో లారీపై తీసుకొస్తున్న భారీ యూనిట్

మల్కాపురం: హెచ్‌పీసీఎల్(విశాఖ రిఫైనరీ)కి మంగళవారం ఉదయం ఓ భారీ యూనిట్ వచ్చింది. సుమారు రూ.23 వేల కోట్లతో హెచ్‌పీసీఎల్‌లో గత రెండేళ్ల నుంచి విస్తరణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. విస్తరణకు అవసరమైన యూనిట్లు మింది, నక్కవానిపాలెం, సింథియాలో ఉన్న ప్రత్యేక ప్రదేశాల్లో తయారు చేస్తున్నారు. మరికొన్నింటిని వివిధ రాష్ట్రాల నుంచి రప్పిస్తున్నారు. వీటిలో భాగంగా మిందివద్ద తయారైన 50 అడుగుల పొడవు, 25 అడుగుల ఎత్తు, 10 అడుగుల వెడల్పుతో కూడిన యూనిట్‌ను దాదాపు 120 టైర్లు గల భారీ వాహనంలో తీసుకొచ్చారు. మంగళవారం రాత్రి సమయంలో జింక్ నుంచి నక్కవానిపాలెం, కోరమాండల్, శ్రీహరిపురం సర్వీస్ రోడ్డులో హెచ్‌పీసీఎల్‌కు చేర్చారు.